**నీలగిరి ఎక్స్‌ప్రెస్**

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 34 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 11-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

ఓడిపోయితిమని ఒకయించుకైనను
చింతవలదు సుమ్ము చిత్తమందు
కారణములు తెలిసి కాసింత శ్రద్ధతో
సాధనమ్ము జేయ సఫలమగును

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


### విలేకరులు కావలెను


తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

- 20 మంది సైనికులు మృతి?
- టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం.. నీలమ్ వ్యాలీలో విషాదం
- రెండు రోజుల్లో రెండో ప్రమాదం.
- బలూచిస్థాన్ ఘటన మరువక ముందే.. మరో హెలికాప్టర్ కూలిపోవడంపై ఆందోళన
- ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన సైన్యం..
- మృతుల కుటుంబాలకు ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సంతాపం
- అశాంతిలో పాక్ ఆక్రమిత కాశ్మీర్.. ఓవైపు సరిహద్దు దాడులు, మరోవైపు ఘర్షణలు

2

పాకిస్తాన్ బలూచిస్తాన్‌లో జరిగిన భద్రతా దళాలపై ఉగ్రదాడుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సైనికులను తరలిస్తున్న హెలికాప్టర్ కూలిపోవడంతో పాటు జరిగిన దాడుల్లో సుమారు 20 మంది సైనికులు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది, ప్రాంతంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు..





## జనసేన పుట్టిందే తెలంగాణ

# గడ్డమీద

- అక్కడకు రావద్దనడానికి 'తెలంగాణ' ఎవరి జాగీరు కాదు!
- ఉత్తర, దక్షిణాది విభేదాలు దేశానికే ప్రమాదకరం: పవన్ కల్యాణ్ హెచ్చరిక
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు!
- పదేళ్ల 'బీఆర్ఎస్' పాలనలో ఎప్పుడూ ఇలాంటి వ్యాఖ్యలు వినలేదు
- నా ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను
- అర్థం, హేతుబద్ధత ఉన్న నాయకత్వాన్నే యువత కోరుకుంటోంది
- దేశంలో ఎక్కడైనా తిరిగే హక్కు నాకుంది.. అందుకే ఆ పదం వాడా!

న్యూఢిల్లీ

జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని..

-మిగతా 2 లో

## టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా

# ఫ్యూచర్ సిటీ

ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడితారు



### ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

- అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు
- నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు
- బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్

2 లో

తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫ్యూచర్ సిటీకి ప్రతిబింబంగా నిలవనున్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.



# పశ్చిమాసియాలో కల్లోలం

- హర్మూజ్ వద్ద ఇరాన్ లక్ష్యాలపై అమెరికా విరుచుకుపాటు
- గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై టెహ్రాన్ క్షిపణుల వర్షం
- కాల్పుల విరమణ తర్వాత మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు
- అపాచీ హెలికాప్టర్ కూల్చివేతకు ప్రతీకార చర్యలు
- ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలపై అమెరికా దాడులు
- జోర్డాన్, కువైట్, బహ్రేన్‌ల్లో అమెరికా స్థావరాలే లక్ష్యం
- హర్మూజ్ పరిసరాల్లో నాలుగు గంటలపాటు వైమానిక దాడులు
- మరోసారి దాడి చేస్తే తీవ్ర పరిణామాలే: ఐఆర్‌జీసీ హెచ్చరిక
- సంయమనం పాటించాలని ఇరు దేశాలకు రష్యా, చైనా విజ్ఞప్తి

టెహ్రాన్/వాషింగ్టన్


దాడులు, ప్రతి దాడులతో పశ్చిమాసియా అట్టుడికిపోతోంది. కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, ఆరోపణలు-ప్రత్యారోపణలు చేసుకుంటూ అమెరికా, ఇరాన్ పరస్పర దాడులకు దిగుతున్నాయి. హర్మూజ్ జలసంధి పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై అమెరికా జరిపిన దాడులకు ప్రతిగా జోర్డాన్, కువైట్, బహ్రేన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డులు బుధవారం క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించారు. ఏప్రిల్‌లో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి. హర్మూజ్ సమీపంలో అమెరికా అపాచీ హెలికాప్టర్‌ను ఇరాన్ మంగళవారం కూల్చివేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులు జరపాలని అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సేనలను ఆదేశించారు.

-మిగతా 2లో


## అఫ్ఘాన్‌పై పాక్

# వైమానిక దాడి

- నిద్రలోనే 11 మంది చిన్నారుల మృతి



2 లో



# తెలంగాణలో వానలే వానలు

- దూసుకొస్తున్న ఈదురుగాలులు
- ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు..
- రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు
- వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికలు

హైదరాబాద్

గత నాలుగు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇక రెండు రోజుల క్రితం అయితే భారీగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు పడున్నాయి. మరి, వాతావరణ శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేశారో ఇక్కడ చూద్దాం.. గత నాలుగు రోజుల నుంచి వానలు పడుతున్నాయి. ఇక రెండు రోజుల క్రితం అయితే భారీగా వర్షాలు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో

-మిగతా 2 లో



# ఎన్డీయే పాలనకు 12 ఏళ్లు పూర్తి

- కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచడమే అసలైన విజయం
- 2014 తర్వాత స్థిరత్వం, అభివృద్ధి సాధించామని వ్యాఖ్య
- ఎన్డీయే ప్రత్యేక సమావేశంలో మోదీ కీలక ప్రసంగం

కాంగ్రెస్ పాలనలో దేశం నిరాశలోకి వెళ్లిందన్న ప్రధాని

హైదరాబాద్ :-

కాంగ్రెస్ పాలనలో దేశం నిరాశలోకి కూరుకుపోయిందని ప్రధాని మోదీ విమర్శించారు. 12 ఏళ్లు కాంగ్రెస్‌ను అధికారానికి దూరంగా ఉంచగలగడమే ఎన్‌డీయే అసలైన విజయమని ప్రధాని అన్నారు. ఎన్‌డీయే అధికారం చేపట్టి 12 ఏళ్లు పూర్తవడంతోపాటు మోదీ ప్రధానిగా అత్యధిక రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎన్‌డీయే పక్షాలతో న్యూఢిల్లీలోని

-మిగతా 2 లో

## అభివృద్ధిపై

# బీఆర్ఎస్ విషం

-ఓటమి భయంతోనే 'ఫ్యూచర్ సిటీ' కుట్రలు

- తెలంగాణ బాగుపడటం బీఆర్ఎస్ నాయకులకు ఇష్టం లేదు
- ప్రపంచ దేశాలతో పోటీపడేలా మన ప్రణాళికలు
- ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ :-

"ఓటమి చెంది, నిరాశ నిస్పృహలను గురి, ఏదో కోల్పోయామనే భావంతో ఉన్న నాటి టిఆర్ఎస్ నాయకత్వం నేడు రాష్ట్ర అభివృద్ధిపై విషం చిమ్ముతోంది" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు లిఫ్ట్‌స్టైల్ లో ధ్వజమెత్తారు. కోరి కోల్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని, సమర్థ్యం" అని తెలంగాణ ప్రజానీకి ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచంతో పోటీ పడటం ఇష్టం

-మిగతా 2 లో



## తెలంగాణ కేసు ఎఫెక్ట్..

- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ రద్దు
- హైదరాబాద్ కోర్టు కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆరోపణలు
- దీనిని ప్రజాస్వామ్య హత్యగా అభివర్ణించిన కాంగ్రెస్ పార్టీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి

నామినేషన్ రద్దుతో ముగ్గురు బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోలేదని మీనాక్షి నాటరాజన్ ప్రైవేట్ కంప్లైంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఆమె దాఖలు చేసిన నామినేషన్ మంగళవారం తిరస్కరణకు గురైంది. హైదరాబాద్‌లోని ఒక కోర్టులో తనపై నమోదైన ప్రైవేట్ ఫిర్యాదు వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించలేదని ఆభ్యంతరాల నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025లో హైదరాబాద్‌కు చెందిన కాంగ్రెస్ మాజీ మహిళా కార్పొరేటర్ ఒకరు మీనాక్షి నటరాజన్‌పై ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. తను వేధించిన అతడిపై 2022, మే నెల 7న పంజాగుట్ట, 2023 జూన్ 28న బెంగళూరులోని కబ్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని ఫిర్యాదుదారు వెల్లడించారు.

-మిగతా 2 లో



## 2027 వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ

- జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ 2026 నాటికి పునరుద్ధరణ డిజైన్ సిద్ధం
- నవంబర్-డిసెంబర్లో పునరుద్ధరణ పనుల ప్రారంభం
- రైతుల ప్రయోజనాలు, ప్రాజెక్టుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:

మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ (జిపిఆర్) సర్వేలు మరియు పునరుద్ధరణ ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మేడిగడ్డ లో మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2 లో

## పశ్చిమాసియాలో కల్లోలం

దమొదటి తరువాయి

దీంతో అమెరికా సేనలు హర్మూజ్ పరిసరాలలోని ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిపాయి. అలాగే ఇరాన్ చర్చల విషయంలో ఆలస్యం చేసిందని, అందుకు భారీ మూల్యం చెల్లించుకుంటుందని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు. అయితే యుద్ధ పరిస్థితుల్లో సంయమనం పాటించాలని రష్యా ఇరు దేశాలను కోరింది. అలాగే పశ్చిమ ఆసియాలోని సంఘర్షణపై తాము "తీవ్ర ఆందోళన" వ్యక్తం చేస్తున్నామని, ఉద్రిక్తతలను పెంచవద్దని చైనా ఇరు పక్షాలకు విజ్ఞప్తి చేసింది.

ఏం జరిగింది? అమెరికా ప్రతీకారం బలంగా, శక్తివంతంగా ఉంటుందని దాడులకు ముందు ట్రంప్ మీడియాకు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలు, గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్లు, నిఘా రాడార్ ప్రదేశాలపై తాజాగా దాడులు చేశామని అమెరికా సైన్యం ప్రకటించింది. ఈ దాడులు నాలుగు గంటల పాటు కొనసాగాయి. దాదాపు 20 ఇరాన్ లక్ష్యాలపై దాడులు జరిగాయని సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. హర్మూజ్ పరిసరాలలోని మూడు వ్యూహాత్మక ప్రదేశాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. రెండు నీటి రిజర్వాయర్లపై కూడా అమెరికా దాడి చేసిందని, దీంతో ఆ ప్రాంతంలో ఇరవై వేల మందికి నీటి సరఫరా నిలిచిపోయిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ తెలిపింది. ఈ రిజర్వాయర్ల నుంచి కౌహెస్టాక్ పట్టణానికి, దాని పరిసరాలలోని పది గ్రామాలకు తాగు నీరు సరఫరా అవుతోంది. అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి ప్రత్యామ్నాయ మార్గాలలో నీటి సరఫరా చేస్తున్నారు. కాగా ఖెష్మ్ దీవి పైన, హర్మూజ్‌లోని ఓడరేవు నగరమైన సిరిక్ పైన అమెరికా దాడులు చేసిందని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) తెలియజేసింది. అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించామని చెప్పింది. ఎఫ్-35 ఫైటర్ జెట్ హ్యాంగర్లు సహా దూర శ్రేణి క్షిపణులతో జోర్డాన్‌లో అమెరికాకు చెందిన అల్-అజ్రఖ్ స్థావరంలోని నాలుగు ప్రదేశాలు, కమాండ్ కంట్రోల్ కేంద్రంపై రివల్యూషనరీ గార్డులు దాడులు చేశారు. అమెరికా మరోసారి దాడులకు దిగితే తమ స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుందని హెచ్చరించారు.

## తెలంగాణలో వానలే వానలు

దమొదటి తరువాయి

రానున్న మూడు రోజుల పాటు తేలిక పాటి నుంచి భారీ వర్షాలు పడున్నాయి. మరి, వాతావరణ శాఖ అధికారులు ఎలాంటి హెచ్చరికలు జారీ చేసింది

నైరుతి రుతుపవనాలు రాబోయే మూడు, నాలుగు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలోని మరికొన్ని భాగాలు, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని మిగిలిన భాగాలు, నైరుతి బంగాళాఖాతం, పశ్చిమ-మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని భాగాలు, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, బీహార్, జార్ఖండ్, ఒడిశాల్లోని కొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

నిన్న ఉత్తర కర్ణాటక అంతర్గత ప్రాంతాలు, దాని పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం, మధ్య బంగాళాఖాతం నుండి తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతర్గత కర్ణాటక మీదుగా తీరప్రాంత కర్ణాటక వరకు సగటు సముద్ర మట్టానికి 3.1, 5.8 కిలోమీటర్ల మధ్య విస్తరించి ఉన్న ద్రోణితో విలీనమైంది. తూర్పు ఉత్తరప్రదేశ్ పై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా విదర్భ వరకు ఒక ద్రోణి సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడి ఉంది. రాగల 3 రోజుల పాటు వాతావరణంలో భారీ మార్పులు రానున్నాయి. ఈరోజు,రేపు , ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పు లేదు.

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఈరోజు, రేపు ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులు మరియు 40 నుండి 50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## ఎన్డీయే పాలనకు 12 ఏళ్లు పూర్తి

దమొదటి తరువాయి

భారత్ మండపంలో బుధవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రధాని మోదీతోపాటు బీజేపీ అగ్రనేతలు, ఎన్డీయే కూటమి నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే పాలన గురించి వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. "ఇన్నేళ్ల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలున్నాయి. భారత మాతకు అత్యధిక కాలం సేవ చేసే అవకాశం కలగడం దేవుడిచ్చిన వరం. నాక ప్రజలే దేవుళ్లకు ప్రతిరూపాలు. ఈ ప్రేమకు కృతజ్ఞతలు. 2014కు ముందు కొన్ని దశాబ్దాలపాటు దేశంలో అస్థిరత, అశాంతి ఉండేది. కానీ, ఇప్పుడు దేశ ప్రజలు ఒక స్థిరమైన ప్రభుత్వాన్ని, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని చూస్తున్నారు. దేశ ప్రజలకు నమస్కరిస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. 12 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు దేశాన్ని దూరంగా ఉంచడమే ఎన్డీయే సాధించిన గొప్ప విజయం. కాంగ్రెస్ తన పాలనలో దేశాన్ని నిరాశ, బలహీన స్థితిలోకి నెట్టింది. దేశం నెమ్మదిగా అభివృద్ధి చెందుతుందని, వేగంగా అభివృద్ధి చెందడం కాదని ప్రజలు నమ్మేవారు. దేశం నెమ్మదిగా అభివృద్ధి చెందడాన్ని కాంగ్రెస్ నేతలు హిందూ అభివృద్ధి రేటుగా చెప్పేవారు. పని కాంగ్రెస్‌దే.. బాధ్యత కాంగ్రెస్‌దే.. వైఫల్యం కూడా కాంగ్రెస్‌దే.. కానీ, దీనికి కారణం మాత్రం హిందూ జనాభా అని చెప్పారు" అంటూ మోదీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశం తన పూర్తి శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా పని చేస్తోందన్నారు.

## అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడి

### నిద్రలోనే 11 మంది చిన్నారుల మృతి



న్యూఢిల్లీ,

అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ సైనిక దళాలు జరిపిన దాడుల్లో 11 మంది చిన్నారులు సహా 13 మంది నిద్రలోనే మరణించారని, మరో 14 మంది గాయపడ్డారని కాబుల్‌లోని తాలిబన్ ప్రభుత్వం బుధవారం ఆరోపించింది. ఈ దాడులపై పాకిస్థాన్ నుంచి ఎటువంటి ధృవీకరణ రాలేదు. పాక్ చర్యను దురాక్రమణగా ముజాహిద్ అభివర్ణించింది.

## తెలంగాణ కేసు ఎఫెక్ట్..

దమొదటి తరువాయి

తను వేధించిన నాయకుడిని అరెస్టు చేయాలంటూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలు నిరసనకు దిగారు. దీంతో ఆరోపణలు ఎదుర్కొన్న నాయకుడి జిల్లా కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అయితే అతడిపై చర్యలు తీసుకోవాలని పార్టీకి అనేకమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు నాడు ఆరోపించారు. మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్తే అతడిని సస్పెండ్ చేశామని చెప్పారని, కానీ సస్పెన్షన్‌కు సంబంధించిన ధృవపత్రం ఇవ్వలేదని తెలిపారు. ఆ తర్వాత కూడా ఆయన పార్టీలో క్రియాశీలకంగా కనిపించనట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ కేసులో మీనాక్షిని నాలుగో ప్రతివాదిగా చేర్చడంతో కోర్టు ఆమెకు నోటీసులు జారీ చేసింది. మధ్యప్రదేశ్‌లో రాజ్యసభ నామినేషన్ పరిశీలన సందర్భంగా బీజేపీ ఈ అంశాన్ని లేవనెత్తింది. మీనాక్షి నటరాజన్ అఫిడవిట్‌లో కీలక సమాచారాన్ని దాచిపెట్టారని అభ్యంతరం వ్యక్తం చేసింది. బీజేపీ వాదనతో ఏకీభవించిన రిటర్నింగ్ అధికారి ఆమె నామినేషన్‌ను రద్దు చేశారు. దీంతో బీజేపీ అభ్యర్థులు తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్, మహేశ్ కేవతులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది "ప్రజాస్వామ్య హత్య" అని కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్ వంటి అగ్రనేతలు మండిపడ్డారు. కాగా, బుధవారం మీనాక్షి నటరాజన్ ఎన్నికల సంఘాన్ని కలిసి తన వివరణ ఇచ్చారు. సదరు నోటీసు కేవలం ప్రాథమిక విచారణా అవసరం లేదని ఆమె వాదించారు. ఈ వ్యవహారం ఇరు పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తలను మరింత పెంచింది.

# కుప్పకూలిన పాక్ ఆర్మీ హెలికాప్టర్

- -20 మంది సైనికులు మృతి?
- -టేకాఫ్ అవుతుండగా సాంకేతిక లోపం.. నీలమ్ వ్యాలీలో విషాదం
- - రెండు రోజుల్లో రెండో ప్రమాదం.
- - బలూచిస్థాన్ ఘటన మరువక ముందే.. మరో హెలికాప్టర్ కూలిపోవడంపై ఆందోళన
- - ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన సైన్యం..
- -మృతుల కుటుంబాలకు ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ సంతాపం
- -అశాంతిలో పాక్ ఆక్రమిత కాశ్మీర్.. ఓవైపు సరిహద్దు దాడులు, మరోవైపు ఘర్షణలు



న్యూఢిల్లీ

పాకిస్తాన్ ఆర్మీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. సైనికులతో ప్రయాణిస్తున్న ఎం17 అనే పాక్ ఆర్మీకి చెందిన హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న సైనికులు, సిబ్బంది సహా మొత్తం మంది మరణించారని పాక్ ఆర్మీ ప్రకటించింది. ఈ ప్రమాదంలో ఎవరూ బతికిలేరని తెలిపింది. ఈ ఘటన బుధవారం ఉదయం పాక్ ఆక్రమిత కాశ్మీర్ పరిధిలోని ముజఫ్ఫరాబాద్ సమీపంలోని, నీలమ్ వ్యాలీలో జరిగింది. హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న సమయంలో సాంకేతిక సమస్య కారణంగా కూలిపోయిందని అధికారులు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చారు. ఈ ఘటన జరిగిన వెంటనే సహాయక బృందాలు ప్రమాద స్థలికి చేరుకున్నాయి. కానీ, అప్పటికే అక్కడ అందరూ మరణించారు. అనంతరం మంటలను సిబ్బంది ఆర్పేశారు. మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని పాకిస్తాన్‌కు చెందిన ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) తెలిపింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్‌లో 20 మంది సైనికులు, సిబ్బంది ఉన్నారని తెలుస్తోంది. అయితే, దీనిపై పాక్ నుంచి అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. రెండు రోజుల క్రితం పాకిస్తాన్‌కు చెందిన మరో హెలికాప్టర్ కూలిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌కు చెందిన ఆర్మీ హెలికాప్టర్ బలూచిస్తాన్‌లో కూలింది. తాజాగా హెలికాప్టర్ కూలిన ఘటనపై పాక్ సైన్యం విచారణ జరుపుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అండ్ చీఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. మరోవైపు పాకిస్తాన్.. ఆఫ్గనిస్తాన్‌పై దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. పాక్ జరిపిన వైమానిక దాడుల్లో పది మందికిపైగా మరణించారు. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పాక్ ఆర్మీకి, నిరసనకారులకు మధ్య పరస్పర దాడులు జరుగుతున్నాయి. ఈ దాడుల్లో 30 మంది మరణించగా, 200 మందికిపైగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఇంకా ఘర్షణలు, ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీ

- -ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు
- -ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- -అభివృద్ధిని అడ్డుకోవడమే బిజెపి, బిఆర్ఎస్ పని
- -కడుపులో విషం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు
- -నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగి పోతోంది
- -కబ్జాదారుల కోరలు పీకేందుకే హైడ్రా ఏర్పాటు
- -బతుకమ్మకుంటను ఎడ్లకు రాసిచ్చిన కెసిఆర్
- -ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పుడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెప్పుకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి? అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎడ్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక్ ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు. వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

దమొదటి తరువాయి

విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు. వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అభివృద్ధిపె బీఆర్ఎస్ విషం

దమొదటి తరువాయి

లేని కొందరు కుట్రదారులు రాష్ట్రాన్ని దెబ్బతీస్తున్నారని, వారి కుట్రలను ప్రజలంతా గమనించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో కలిసి పాల్గొన్న డిప్యూటీ సీఎం, అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణ ప్రపంచ పటంలో అగ్రగామిగా అభివృద్ధి ఏదో దేశంలోని నాలుగు రాష్ట్రాలతో పోటీ పడటానికీ కాదు, జపాన్, కొరియా లాంటి ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణను నిలబెట్టేందుకు పునాదులు వేస్తున్నాం. ఇలాంటి శుభ సందర్భంలో కొందరు రాజకీయ స్వార్థంతో ఫ్యూచర్ సిటీ రావొద్దని, అభివృద్ధి జరగకూడదని ఇబ్బందిపెడుతున్నారు. ఈ రాష్ట్రం మనది.. మనమంతా చేయి చేయి కలిపి, అడుగులో అడుగు వేసి ముందుకు సాగాలి అని తెలంగాణ ప్రజానీకి ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఈ పరిసర ప్రాంతాల్లో కీలక కాల్వ్యానికి కారణమయ్యే ఫాల్మా సిటీని తీసుకువచ్చి, హైదరాబాద్ మహానగరానికి సైతం ప్రమాదంలోకి నెట్టిందని భట్టి విమర్శించారు. తాను కాంగ్రెస్ పక్షాన ఇచ్చిన మాట ప్రకారమే.. నేడు కాలుష్య రహిత గ్రీన్ ఫార్మా, గ్రీన్ ఎనర్జీ వ్యవస్థలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఈనాడు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలు ఎలా విలసిల్లాయో.. రాబోయే రోజుల్లో 'ఫ్యూచర్ సిటీ' యావత్ తెలంగాణ కీర్తి కిరీటంలో మకుటాయమానమైన మణిహారంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ప్రపంచస్థాయి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని, ఇక్కడి నిరుద్యోగ యువత కోసం 'స్కిల్స్ యూనివర్సిటీ', అంతర్జాతీయ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి స్థానిక రైతు కుటుంబాలకు పెద్ద ఎత్తున ఆదాయ వనరులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో అడుగుతున్న 'అపూర్వ అభివృద్ధిని చూసి, తమ గ్రామాలు కూడా ఈ అథారిటీలో చేరాలని స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

## 2027 వేసవి నాటికి మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ

దమొదటి తరువాయి

జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతకు పంపామని తెలిపారు. వారి సూచనల మేరకు 2027 నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామని చెప్పారు. వర్షాల ముగిసిన వెంటనే 2026 నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో జూన్ చివరి నాటికి బ్యారేజీలను తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. హైడ్రాలజికల్ అధ్యయనాలతో పాటు జియోటెక్నికల్ బోర్ హోల్ పరిశోధనలు, సాంకేతిక పరీక్షలను వేగవంతం చేశామని తెలిపారు. ప్రస్తుత మేడిగడ్డ బ్యారేజీలో 90 పరీక్షలు 90 శాతం వరకు పూర్తయ్యాయని, బోర్ హోల్ మరియు జియోటెక్నికల్ పరిశోధనలు 80 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. జూన్ చివరి నాటికి అన్ని పరీక్షలు, పరిశోధనలు పూర్తవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా నష్టం పునరావృతం కాకుండా ఉండేందుకు 40 నుండి 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్ తప్పి భూగర్భ పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రత, న్యాయ కమిషన్ పలు నిర్ణయాల, డిజైన్, నిర్వహణ లోపాలను గుర్తించాయి" అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 38,000 కోట్ల అంచనా వ్యయంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించిందని గుర్తు చేశారు. 2014 నాటికి దాదాపు మూడోవంతు పనులు పూర్తయ్యాయని చెప్పారు. అదే ప్రాజెక్టును కొనసాగించి ఉంటే 2016-17 నాటికే పూర్తి సుమారు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని పేర్కొన్నారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ-డిజైన్ పేరుతో ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచిందని విమర్శించారు. రూ.38,000 కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం లక్ష కోట్ల రూపాయలు దాటిందని, కాగ్ అంచనాల ప్రకారం అది రూ. 1.45 లక్షల కోట్ల వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు. "ఇంత భారీ ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ 2023 డిసెంబర్ 7 తర్వాత మూడు బ్యారేజీలు వినియోగంలో లేకపోవడం అత్యంత దురదృష్టకరమైన పరిణామంగా ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వ నిర్ణయాల వల్ల తెలంగాణ ప్రజలపై, రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడిందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వం పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. పునరుద్ధరణ డిజైన్ కోసం ప్రపంచ ప్రఖ్యాత కన్సల్టెంట్ సంస్థ ఎ ఎమ్ ఐ వై, ఐఐటి బొంబాయితో కలిసి నియమించామని ఆయన తెలిపారు. పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నమూనా అధ్యయనాలు, సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తోందని చెప్పారు.

## సేవే పరమో ధర్మం అనే లక్ష్యంతో త్వరలో తాజ్ బాబా సేవా సమితి రెండవ బ్రాంచ్ ప్రారంభం



**పెద్దపల్లి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సమాజ సేవలో ముందంజలో ఉన్న తాజ్ బాబా సేవా సమితి తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు రెండవ బ్రాంచ్‌ను త్వరలో ప్రారంభించబోతోంది. ఈ మహత్తర కార్యక్రమానికి పెద్దపల్లి పట్టణ కేంద్రానికి చెందిన యువ సామాజిక సేవకుడు షేక్ షకీల్ ప్రోత్సాహం, సహకారం, సేవాభావం ఎంతో తోడ్పడుతున్నాయి. యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న షకీల్ సేవలను ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందించారు. పేదలు, నిరుపేదలు, అనాథలు మరియు అవసరంలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలనే సంకల్పంతో ఈ కొత్త బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నామని సమితి ప్రతినిధులు తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో ప్రజల ఆశీస్సులు, సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తాజ్ బాబా సేవా సమితి ఆకాంక్షిస్తోంది.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ శ్రీరంగప్రసాద్ నియామకం



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన విశ్వవిద్యాలయం వ్యాపార వాణిజ్య నిర్వహణ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా డాక్టర్ శ్రీరంగప్రసాద్ నియమితులయ్యారు. ఉపకులపతి ఆచార్య ఉమేష్‌కుమార్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య సతీష్‌కుమార్ నియామక పత్రాలు అందజేశారు. ప్రస్తుతం బిజినెస్ మేనేజ్మెంట్ విభాగాధిపతిగా, ఐక్యూఏసి డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన, ఇంతకుముందు పరీక్షల నియంత్రణ అధికారిగా కూడా సేవలందించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాలు సమర్పించి, అనేక కార్యశాలలు నిర్వహించిన డాక్టర్ శ్రీరంగప్రసాద్‌ను అధ్యాపకులు, విద్యార్థులు కలిసి అభినందించారు. శాతవాహన కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలకు కొత్త ప్రిన్సిపల్‌గా శ్రీరంగప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.

## పుట్ట మధుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



**పాలకుర్తి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు గతంలో రాజకీయ హత్యలకు తెరలేపి నియోజకవర్గాన్ని కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు. మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై వ్యక్తిగత దూషణలకు దిగిన పుట్ట మధును ఖండిస్తూ బుధవారం బసంతనగర్లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ, శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, ఆరు గ్యారంటీలతో ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని అన్నారు. వ్యక్తిగత దూషణలు దిగజారుడు రాజకీయమని విమర్శించారు. పుట్ట మధు గతంలో లాయర్ వామనరావు దంపతుల హత్య, ఇసుక, బొగ్గు అక్రమ దందాలు, కుంభకోణాల్లో ఆరోపణలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మంథని నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని, ఇకపై ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు పర్శవేణి శ్రీనివాస్, పెద్దపల్లి తిరుమల, నాయకులు బయ్యాపు మనోహర్ రెడ్డి, గంగాధర రమేష్, రాజ్‌కుమార్, తలారి శంకర్ తదితరులు పాల్గొన్నారు. పుట్ట మధు వ్యక్తిగత దూషణలు దిగజారుడు రాజకీయమని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు.

## నూతన ఓపెన్ జిమ్ ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్‌లో మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిట్ ఇండియా నినాదం స్ఫూర్తితో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఈ జిమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. యువతతో పాటు అన్ని వయస్సుల వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, బీజేపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వాకర్స్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా బొమ్మకల్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభమైంది.

## యువత క్రీడాస్ఫూర్తితో ఎదగాలని కాంగ్రెస్ నేతల పిలుపు



**హుజురాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హనుమకొండ జిల్లా కమలాపురం మండలం ఉప్పల్ గ్రామంలో స్వర్గం సర్వజన రాజేశ్వరరావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఉప్పల్ ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో హుజురాబాద్ జట్టు విజేతగా నిలిచి రూ.50,000 బహుమతి అందుకుంది. రన్నరప్‌గా నిలిచిన ఉప్పల్ జట్టుకు రూ.25,000 బహుమతి లభించింది. ఈ టోర్నమెంట్‌కు స్పాన్సర్‌గా స్వర్గం రవి వ్యవహరించారు. బహుమతి కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణయ్ బాబు, మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, నాయకులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ బాబు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోని వంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని దేశానికి గర్వకారణంగా నిలవాలని పిలుపునిచ్చారు. యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ నేతలు ఆకాంక్షించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా అమ్మ మాట -- అంగన్వాడీ బాట




**హుస్నాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోహెడ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో 'అమ్మ మాట -- అంగన్వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ బందెల సుజాత--బాలకిషన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మూడేళ్లు నిండిన చిన్నారుల నమోదును పెంచి, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. త్వరలో చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు దర్శనాల నారాయణ, అంగన్వాడీ టీచర్లు గోరిట్యాల విజయలక్ష్మి, బందెల రాజేశ్వరి, హెల్పర్ స్వర్ణలత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా కార్యక్రమం విజయవంతంగా సాగింది.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
33/11 కేవీ బొమ్మకల్ ఎస్.ఎస్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి పనుల కారణంగా ఈ రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏడీ ఈ గదం రఘు తెలిపారు. ప్రభావిత ప్రాంతాలు – సిరిపురం కాలనీ, రజ్వీ చమన్, సిటిజన్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, కృష్ణ నగర్ కాలనీ, ధర్మ నగర్, బైపాస్ రోడ్, బొమ్మకల్, గుంటూరుపల్లి, సెల్ఫీ నగర్. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ సూచించింది.

## ఐఐటి సూపరింటెండెంట్‌కు డాక్టరేట్

### ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ సాధించిన ఎన్. సోమేశ్వర్ రావు



**హైదరాబాద్, జూన్ 10(చైతన్యగళం):**
హైదరాబాద్‌కు చెందిన రమేష్ శ్రీ ఎన్. సోమేశ్వర్ రావు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ ఉత్తీర్ణులయ్యారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం ఆయన కంది ఐఐటిలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సోమేశ్వర్ రావును ఐఐటి అధ్యాపకులు, సిబ్బంది, యాజమాన్యం ఘనంగా అభినందించారు. శ్రేయోభిలాషులు, హితులు, సన్నిహితులు సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ, మరోవైపు పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం ఆషామాషీ కాదని, ఆయన కృషి ప్రశంసనీయం అని అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మహేంద్రనాథ్ శతజయంతి ఉత్సవాలు



**అమ్రాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సంఘసంస్కర్త, మాజీ మంత్రి పుట్టపాక మహేంద్రనాథ్ 100వ జయంతి వేడుకలు అచ్చంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మహేంద్రనాథ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సామాజిక న్యాయం, ప్రజాసేవ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మహేంద్రనాథ్ జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేంద్రనాథ్ సేవలను స్మరించారు. అనంతరం స్వీట్లు పంచి వేడుకలను ముగించారు. మహేంద్రనాథ్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిగి, ఆయన సేవలను స్మరించారు.

## గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికై గ్రామసభ



**హుస్నాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నాగారం గ్రామంలో 99 రోజుల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో వి. సురేష్, గ్రామ కార్యదర్శి ఎల్లయ్యకు గ్రామ ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘన సన్మానం చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామసభలో చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇజ్జగిరి సంపత్, ఉపసర్పంచ్ కొలిపాక తిరుపతి, వార్డు సభ్యులు పంది రవీందర్, ఇజ్జగిరి కిష్టయ్య, ఆకుల ఉమ, అంగన్‌వాడీ టీచర్ రాజమణి, ఆశా కార్యకర్త కొలిపాక రేణుక, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నూతన అధికారులకు ఘన సన్మానం, గ్రామాభివృద్ధి అంశాలపై చర్చలతో సభ కొనసాగింది.

## దుబాయ్ ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే సత్యం

**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దుబాయ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వలస కార్మికులు మృతి చెందగా, వారి మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం స్వయంగా దుబాయ్‌కు బయలుదేరారు. ఎమిరేట్స్ రోడ్డుపై లారీని మినీ బస్సు ఢీకొనడంతో ఐదుగురు మృతి చెందగా, వారిలో ముగ్గురు తెలంగాణ ప్రవాసులు --- సయ్యద్ సలీం (51, నమికొండ గ్రామం, కొడిమ్యాల మండలం), గొల్లపల్లి తిరుపతి గౌడ్ (42, తక్కల్లపల్లి గ్రామం, మల్యాల మండలం), అబ్బుల్ రఫీక్ (37, గాజులపేట, మెట్‌పల్లి మండలం) ఉన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, భారతీయ కాన్సులేట్ అధికారులతో మాట్లాడి మృతదేహాల తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సత్యం చర్యలు తీసుకున్నారు. గాయపడిన క్షతగాత్రులను కూడా స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. విదేశాల్లో కష్టపడుతున్న తెలంగాణ కార్మికులకు ఏ ఆపద వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని, బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సత్యం స్పష్టం చేశారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన కరీంనగర్-జగిత్యాల రహదారి



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్--జగిత్యాల ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహన రద్దీ, గుంతలు, హెచ్చరిక బోర్డుల లేమి, రాత్రివేళల్లో వెలుతురు లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. ఇటీవల కొత్తపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కోసున వేణుగోపాల్ రెడ్డి తీవ్ర గాయాలపాలయ్యారు. పలువురు గాయపడగా, కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ప్రజలు రహదారి మరమ్మతులు, హెచ్చరిక బోర్డులు, వీధి దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కరీంనగర్--కొత్తపల్లి రహదారి అభివృద్ధిపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు పనిచేయాలి

**- కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లో పట్టు పరిశ్రమ, ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశం జరిగింది. అధికారులు తమ శాఖల కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న పథకాల వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మండలాల వారీగా సాగు భూములు, పంటలు, వర్షపాతం, రైతు వేదికల సేవలపై సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు ఆధునిక సాగు విధానాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం త్వరలో నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మిని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు.

# పాఠశాలలకు చేరిన పాఠ్యపుస్తకాలు



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
2026--27 విద్యా సంవత్సరానికి కేటాయించిన 2,77,340 ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీని జిల్లాలోని 16 మండలాలకు విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థుల చేతిలో పుస్తకాలు ఉండేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టామని, జూన్ 12 నాటికి అన్ని పాఠశాలల్లో పుస్తకాలు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. పాఠ్యపుస్తకాల స్వీకరణ, నిల్వ, పంపిణీ ప్రక్రియలో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన టెక్స్ట్‌బుక్స్ జిల్లా మేనేజర్, నోడల్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. కరీంనగర్ జిల్లాలో 2.77 లక్షల పాఠ్యపుస్తకాల పంపిణీ విజయవంతంగా పూర్తయింది.

# పాఠశాలల ప్రారంభోత్సవం పండుగలా జరపాలి

**- డీఈవో ఎన్. ప్రశాంత్ రెడ్డి**




**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి పాఠశాలలు జూన్ 15న ప్రారంభం కానున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, గత సంవత్సరం కంటే కనీసం 10% విద్యార్థుల నమోదు పెంచాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, మధ్యాహ్న భోజనం శుభ్రతతో అందించాలని, విద్యుత్ సౌకర్యాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పర్ఫార్మెన్స్ గ్రేడ్ ఇండెక్స్‌లో జిల్లా ముందువరుసలో నిలవాలని, కొత్తగా ఎంపికైన ప్రీ-ప్రైమరీ పాఠశాలలకు ఆయా, ఇన్స్ట్రక్టర్ల నియామక ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో పెయింటింగ్, ఫర్నిచర్ అందజేయనున్నట్లు తెలిపారు. కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు, ఉపాధ్యాయుల జీతాల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, అన్ని పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి పాఠశాలల ప్రారంభోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని సూచించారు.

# ప్రభుత్వ భూమిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

**- తూర్పాటి రాజు**



**హుజురాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఆవరణలోని విలువైన భూమి, క్రీడా ప్రాంగణాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే స్థలాలను అక్రమంగా ఆక్రమించుకోవడం దురదృష్టకరమని, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి హద్దులను స్పష్టంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి భవిష్యత్తులో కబ్జా ప్రయత్నాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే విద్యార్థులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి -- దానిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తూర్పాటి రాజు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికై గ్రామ సభ

**తిమ్మాపూర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



రేణికుంట గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక ముగింపు సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ పరిశుభ్రత, తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ, పచ్చదనం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంతో పాటు యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ మొక్కల పెంపకం, పారిశుధ్య కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, వీధి దీపాల మరమ్మత్తులు, రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే రేణికుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ కార్యదర్శి శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని తిరుపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సహకారంతో రేణికుంటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ఎలుక అంజనేయులు స్పష్టం చేశారు.

# బాల్య వివాహ రహిత మున్సిపాలిటీగా గుర్తింపు




**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గత మూడు సంవత్సరాలుగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో ఒక్క బాల్య వివాహం కూడా నమోదు కాకపోవడంతో, అధికారికంగా బాల్య వివాహ రహిత మున్సిపాలిటీగా ప్రకటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1వ వార్డు నుండి 14వ వార్డు వరకు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, స్థానిక పౌరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, మిషన్ వాత్సల్య సిబ్బంది, జిల్లా శిశు సంరక్షణ అధికారి, ఐసీడీఎస్ గంగాధర ప్రాజెక్టు సీడీపీఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో బాల్య వివాహాల నిరోధక చర్యలు అమలు చేశారు. ప్రజల భాగస్వామ్యం, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖల సమన్వయం, స్థానిక ప్రజల సహకారం బాల్య వివాహాల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా నిరంతర పర్యవేక్షణ కొనసాగించి బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికల విద్యాభివృద్ధి, బాల్య వివాహాల నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

**-మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ పరిధిలోని తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, మై భారత్ జిల్లా యువజన అధికారి జి. తిరుపతి రెడ్డి కలిసి పర్యావరణ పరిరక్షణ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ గాంధీ స్మారక నిధి, నేషనల్ యూత్ ప్రాజెక్ట్, నిఫా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మేయర్ మాట్లాడుతూ చెట్ల నరికివేత, అడవుల అంతరించిపోవడం వల్ల భూతాపం పెరిగి జీవరాశులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, యువత సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. అనంతరం ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. యాదవరాజు, జి. రాజశేఖర్, గొల్లె తిరుపతి, గాండ్ల నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రత్యేక దృష్టి

**- రొంటాల సుహాసిని**



**హుజురాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హుజురాబాద్ పట్టణంలోని 7, 8, 9, 10, 11వ వార్డుల్లో నిర్వహించిన సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి సమస్యలను లేవనెత్తగా, చైర్‌పర్సన్ సంబంధిత అధికారులకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, అంగన్వాడీ సూపర్వైజర్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ తెలిపారు.

# పశువుల ఆరోగ్య రక్షణకు వ్యాక్సిన్ తప్పనిసరి

**- డాక్టర్ వి.ఏ.ఎస్. భారతి**



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బొమ్మకల్ 6వ డివిజన్‌లో పశువులకు హెచ్.ఎస్.బి.క్యూ (గుండె వ్యాధి, వాపు) వ్యాక్సిన్ పంపిణీ చేశారు. పశు వైద్యాధికారులు డాక్టర్ వి.ఏ.ఎస్. భారతి, వి.ఏ. రాము, జె.వి.ఓ.లు పి. రజిత, సమ్మయ్య, ఓ.ఎస్. తిరుపతి, ఓ.ఎస్. చిన్నలచ్చయ్య పశువులకు ఇంజెక్షన్లు వేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సీజన్లో వచ్చే గుండె వ్యాధులు, వాపు వంటి సమస్యల నుంచి రక్షణ కోసం ప్రతి పశువుకు ఈ టీకాలు వేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు పి. శివాజీ, లక్ష్మణ్, కనకయ్య పాల్గొన్నారు. పశువుల ఆరోగ్య రక్షణకు వ్యాక్సిన్ తప్పనిసరి అని అధికారులు సూచించారు.

## సీఎం సభకు కదిలిన యాచారం కాంగ్రెస్ నాయకులు

**మీర్‌ఖాన్‌పేట్‌లో పోర్త్ సిటీ భవనం ప్రారంభోత్సవానికి బయలుదేరిన శ్రేణులు**



**యాచారం, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పోర్త్ సిటీ భవనం ప్రారంభోత్సవ సభకు యాచారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా బయలుదేరారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మోటె శ్రీశైలం ఆధ్వర్యంలో నక్కర్త, మేడిపల్లి గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మేడిపల్లి సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సభలో యాచారం మండల శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు ప్రకటించారు.

# సాదాబైనామా దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలి

**- కలెక్టర్ చిత్రా మిత్రా**



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కలెక్టర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సంబంధిత ఫైళ్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.సీసీఎల్ఏ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి దరఖాస్తును నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీ సూపరిండెంట్ మోబిన్, తహసీల్దార్లు నవీన్ కుమార్, రజితతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.

# రోడ్డు మంజూరు చెయ్యాలని వినతి



**హుస్నాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అక్కన్నపేట మండలం మల్చెరువు తండా పరిధిలోని దుబ్బతండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ కార్యకర్త గుగులోత్ రవీందర్ నాయక్ వినతిపత్రం అందజేశారు.హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన ఆయన, దుబ్బతండా ప్రజలు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.తండాల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేసి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని రవీందర్ నాయక్ విజ్ఞప్తి చేశారు.దుబ్బతండా రోడ్డు సమస్యపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు.

# త్వరలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు

**- ఎంపీ వేము నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని ఈ నెల 12న ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, రాజ్యసభ సభ్యుడు వేము నరేందర్ రెడ్డి తెలిపారు.రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయనను కలసి పాలకవర్గం ఏర్పాటు, నిధుల కేటాయింపు డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ పూర్తి చేసి 12న పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రెడ్డి ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, సహాధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటుకు జూన్ 12న చర్యలు తీసుకుంటామని వేము నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.
ఐఐటి సూపరింటెండెంట్‌కు డాక్టరేట్

## జస్టిస్ ప్రొఫెషనల్ డిజిటల్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ మాజీ కార్పొరేటర్ దొడ్ల.



**కూకట్పల్లి జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శంషిగూడ డివిజన్ పరిధిలోని షంషీగూడ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన జస్టిన్ ప్రొఫెషనల్ డిజిటల్ ఫోటో స్టూడియో ను ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మల్లేశం తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో యాజమాన్యం భారత్, రామగోపాల్, డి ఆర్ కె నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తులో మునిగిపోతున్న యువత..





## భవిష్యత్తును మింగేస్తున్న మద్యం వ్యసనం

దేశ భవిష్యత్తుకు పునాది కావాల్సిన యువతలో మద్యం వినియోగం పెరుగుతుండటం సమాజాన్ని తీవ్రంగా కలవరపెడుతోంది. కలలు కనాల్సిన వయస్సులో, లక్ష్యాలను చేరుకోవాల్సిన దశలో కొందరు యువకులు మద్యం వ్యసనానికి బానిసలై తమ జీవితాలను ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన మద్యం అలవాటు, నేడు యువతలో ఫ్యాషన్‌గా, సామాజిక హోదాకు గుర్తుగా మారడం ఆందోళనకర పరిణామం. స్నేహితుల ప్రభావం, సామాజిక మాధ్యమాల్లో కనిపించే తప్పుడు ప్రచారం, సినిమాల్లో మద్యం సేవనాన్ని గొప్పగా చూపించడం, నిరుద్యోగం, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాలు యువతను మద్యం వైపు ఆకర్షిస్తున్నాయి. సరదాగా మొదలైన అలవాటు క్రమంగా వ్యసనంగా మారి ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని, కుటుంబ బంధాలను దెబ్బతీస్తోంది. కాలేయ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, మానసిక ఆందోళనలు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు మద్యం కారణమవుతోంది.మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎన్నో కుటుంబాలు తమ పిల్లలను కోల్పోతుండగా, మరెందరో యువకులు శాశ్వత వికలాంగులుగా మారుతున్నారు. అంతేకాకుండా కుటుంబ కలహాలు, నేరాలు, హింసాత్మక ఘటనలు, సామాజిక అస్థిరతకు కూడా మద్యం ప్రధాన కారణంగా మారుతోంది. ఒక వ్యక్తి మద్యం వ్యసనానికి బానిసైతే దాని ప్రభావం అతనిపైనే కాకుండా కుటుంబం, సమాజంపైనా పడుతోంది.ఈ పరిస్థితిని మార్చేందుకు తల్లిదండ్రులు పిల్లలపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. విద్యాసంస్థల్లో మద్యం దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు ప్రోత్సహించాలి. ప్రభుత్వం అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి.యువత దేశానికి వెన్నెముక. వారి శక్తి, ప్రతిభ, సృజనాత్మకత దేశాభివృద్ధికి వినియోగపడాలి గానీ మత్తుకు బలికాకూడదు. ప్రతి యువకుడు తన జీవిత లక్ష్యాన్ని గుర్తించి, కుటుంబ ఆశయాలను నెరవేర్చే దిశగా అడుగులు వేయాలి. మద్యం క్షణిక ఆనందాన్ని ఇవ్వొచ్చు, కానీ జీవితాంతం బాధను మిగులుస్తుంది.యువత ఇకనైనా మేల్కొనాలి. మద్యం వ్యసనానికి దూరంగా ఉండాలి. మన జీవితాలు, మన కుటుంబాల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనం మారితే సమాజం మారుతుంది. మనతో పాటు మన చుట్టూ ఉన్నవారినీ చైతన్యవంతులను చేయాలి.మత్తుకు దూరంగా ఉండండి... జీవితాన్ని గెలుచుకోండి.మద్యం మానితే ఆరోగ్యం, ఆనందం మీ సొంతం.యువశక్తి దేశాభివృద్ధికి ఉపయోగపడాలి... మత్తుకు కాదు.

**వ్యాసకర్త**
**కాశవేణి రాకేష్**
**నీలగిరి ఎక్స్‌ప్రెస్, హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి**



# ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ బదిలీ ఆపాలని జెఎస్ఎస్ డిమాండ్



**పెద్దపల్లి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండ శ్రీధర్ బదిలీని ఆపాలని జర్నలిస్టు సంక్షేమ సంఘం, యూట్యూబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు నిరసన చేపట్టారు.జెఎస్ఎస్ అధ్యక్షుడు వెన్నంపల్లి శ్రీనివాస్, టీవైడబ్ల్యూఏ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు సేవలందిస్తూ క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించిన శ్రీధర్ రాష్ట్రస్థాయిలో ఆసుపత్రికి గుర్తింపు తెచ్చారని, నాలుగు అవార్డులు సాధించి జిల్లా గౌరవాన్ని పెంచారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయ రామారావు, మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష వెంటనే స్పందించి ఆయనను పెద్దపల్లిలోనే కొనసాగించేలా చూడాలని ప్రజల తరపున విజ్ఞప్తి చేశారు. ఈ నిరసనలో జెఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి, టీవైడబ్ల్యూఏ గౌరవ అధ్యక్షుడు బొడ్డుపల్లి రామ్మూర్తి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ శ్రీధర్ బదిలీని ఆపి జిల్లా ఆసుపత్రిలోనే కొనసాగించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# సమస్యల పరిష్కారానికే వార్డు సభలు

**- మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్**




**ఆమనగల్లు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు వార్డు సభలు నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని 8వ వార్డు సంకటోనిపల్లిలో సభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రజలతో సమీపంగా ఉండి వారి సమస్యలను పరిష్కరించడం మున్సిపల్ పాలనలో ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీత ఆచారి, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్, నాయకులు కమటం వెంకటయ్య, శ్రీపాల్, ధనుంజయ, దేవరశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్ నియామకం



**పెద్దపల్లి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్ నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కావేటి సతీష్ యాదవ్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 2009లో ఏర్పడిన తెలంగాణ జేఏసీలో కీలకంగా పనిచేసి, 2010లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటులో కోదండరాం సారథ్యంలో ముఖ్య పాత్ర పోషించిన కరుణాకర్ ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించి ఈ పదవి అప్పగించినట్లు సతీష్ తెలిపారు. కరుణాకర్ తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపకులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు.

# మంత్రి శ్రీధర్ బాబుపై అమర్యాద సహించమన్న కాంగ్రెస్ నేతలు



**పెద్దపల్లి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగతంగా, అమర్యాదకరంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు సహించబోరని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్ హెచ్చరించారు. పెద్దపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన పుట్ట మధు తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు.శ్రీధర్ బాబు ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడని, ఆయనపై బురదజల్లడం పుట్ట మధు రాజకీయ బలహీనతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇకపై మంత్రి పై వ్యక్తిగత దూషణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఊరుకోబోమని, ప్రజల మధ్యనే గట్టి రాజకీయ సమాధానం ఇస్తామని హెచ్చరించారు.పుట్ట మధు హద్దులు దాటి వ్యవహరిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.

# కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**దేవరకొండ, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిపి 246 మంది లబ్ధిదారులకు రూ.2,46,28,536 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలిచే గొప్ప సంక్షేమ పథకాలే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని పేర్కొన్నారు.వివాహ ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్నాయని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని, అర్హులైన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను

**- తవక్లాపూర్ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య**



**దేవరకొండ, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో గ్రామ సభ జరిగింది. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ, తవక్లాపూర్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలు తీర్చేందుకు గ్రామ సభలు కీలకమని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత మాజీ మంత్రి పుట్టపాక మహేంద్రనాథ్ జయంతి వేడుకలు



**అచ్చంపేట, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో సంఘసంస్కర్త, మాజీ మంత్రి దివంగత నేత పుట్టపాక మహేంద్రనాథ్ 100వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని మహేంద్రనాథ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, మహేంద్రనాథ్ సామాజిక న్యాయం, ప్రజాసేవ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, సమాజ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుందా మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామనాథం, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు చింతల రాజగోపాల్, పట్టణ అధ్యక్షులు ఖాదర్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఇంధన ధరలపై భారీ నిరసన

**ఎర్రబెల్లి స్వర్ణక్క ఆధ్వర్యంలో గాంధీభవన్ నుంచి గన్‌పార్క్ వరకు ర్యాలీ**




**హైదరాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క ఆధ్వర్యంలో గాంధీభవన్ నుంచి గన్‌పార్క్ వరకు భారీ నిరసన ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా స్వర్ణక్క మాట్లాడుతూ, పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలని ప్రశ్నించారు.ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల నిరంతర పెరుగుదలతో మహిళలు, మధ్యతరగతి కుటుంబాలు, పేదలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలపై పెరుగుతున్న భారాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ నిరసనలో జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, ఖైరతాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ బిందియా, సెక్రటరీ మారి, కాంస్టిట్యుయెన్సీ అధ్యక్షులు కమల, మాధవి, ఫర్జానా బేగం, బ్లాక్ అధ్యక్షులు శ్రీదేవి, వనజ, ప్రియాంక, డివిజన్ అధ్యక్షులు అనురాధ, శ్రీదేవి, మాధవి, భవాని, సెలీనా, రోజు, దుర్గ, సౌమ్య, హేమలత, పరానా బేగం, నాజియా, నేహా బేగం, రోజ్లీ, ఫాతిమా, ఆయేషాతో పాటు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి


**తెలకపల్లి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ మల్లి రవి చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి నివేదిక బస్సుయాత్రలో భాగంగా తెలకపల్లి మండల కేంద్రంలో పర్యటన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యం వహించారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ బస్సుయాత్ర ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు వివరించారు. పేదలకు సన్నబియ్యం, ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఇందిరమ్మ ఇండ్లు, కళాశాలల్లో మధ్యాహ్న భోజనం, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, ఇందిరా మహిళా



శక్తి క్యాంటీన్లు, మహిళలకు వడ్డీ లేని రుణాల పెంపు, 75 వేల ఉద్యోగాలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ యాత్రలో ప్రధాన అంశమని ఆయన వివరించారు.ప్రతి అర్హుడికి ఈ పథకాల ఫలాలు చేరేలా చూడటం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు బండ పర్వతాలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ డిమాండ్**




**మెదక్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డీఈఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ఖేల్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ రేటు తగ్గిపోతున్నదని పేర్కొంటూ, పాఠశాలలను పటిష్ఠపరచి అవసరమైన వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి, యూనిఫాంలు, బస్ ఫీజులు, స్పెషల్ ఫీజులు, పుస్తకాల ఫీజులు, బ్రాండ్ల పేర్లతో వేల నుంచి లక్షల రూపాయల వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. ఎల్‌కేజీ నుంచి ఉన్నత తరగతుల వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రభుత్వం కఠిన నియంత్రణ చర్యలు తీసుకుని, విద్యాశాఖ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వంశీ, సంతోష్, చంద్రశేఖర్, నవీన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు

**- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్**

**ఆమనగల్లు, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బుధవారం ఆయన పట్టణ కేంద్రంలోని



పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టిక, స్టాక్ బోర్డులను పరిశీలించారు. విత్తన ప్యాకెట్లను తనిఖీ చేశారు. లాభార్జనే ధ్యేయంగా ఏడీలరైనా నకిలీ, అనుమతులు లేని విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన డీలర్లు విక్రయించే ప్రతి విత్తన రకానికి సంబంధించి కంపెనీ నుంచి పొందిన అసలు పత్రాలు, మొలక శాతం ధ్రువీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, దుకాణంలో స్టాక్ బోర్డును నిత్యం అప్డేట్ చేస్తూ, రైతులకు కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేశాక కచ్చితంగా రశీదు ఇవ్వాలని సూచించారు.

# ప్రమాదంలో ఉపాధి హామీ కూలీకి తీవ్ర గాయాలు



**మర్రిగూడ, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలోని రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీ సిలువేరు లక్ష్మమ్మ ప్రమాదానికి గురయ్యారు. తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై ఉపాధి హామీ పనికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బైకు అదుపుతప్పి కిందపడింది.ఈ ప్రమాదంలో లక్ష్మమ్మ తలకు తీవ్ర గాయమై, కుడి చెయ్యి విరిగింది. ఆమెను చికిత్స నిమిత్తం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లపంగి నరసింహ వెంటనే స్పందించి, లక్ష్మమ్మకు రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.

# దేవరకొండలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

### విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్టులు ప్రధానం



**దేవరకొండ, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేవరకొండ పట్టణంలోని పిపిఆర్ ఫంక్షన్ హాల్‌లో జెకె ఏచోటు ఖాన్ ఇండియా అసోసియేషన్ ఆధ్వర్యంలో, కరాటే మాస్టర్ శ్రీను చే, ఆర్‌కే సేవా ఫౌండేషన్ నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్, స్థానిక సీఐ వెంకటరెడ్డి, ఎస్సై రాజు, మాజీ ఎస్సై నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ హాజరయ్యారు. తెలంగాణ, ఆంధ్ర చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ సమక్షంలో నిర్వహించిన ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సీఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ, కరాటే అనేది కేవలం ఆత్మరక్షణకే పరిమితం కాకుండా క్రమశిక్షణ, ఏకాగ్రత, మానసిక స్థైర్యాన్ని పెంపొందించే విద్య అని పేర్కొన్నారు. నేర్చుకున్న విద్యార్థులు ఈ విద్యను తప్పుగా వాడకూడదని సూచిస్తూ, వారికి సర్టిఫికెట్లు, బెల్టులు ప్రధానం చేశారు. బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్ మాట్లాడుతూ, కరాటే విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రాక్టీస్ కోసం కరాటే కిట్స్ అందించేందుకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే ఆర్‌కే ఫౌండేషన్ అధ్యక్షుడు పున్న రామకృష్ణకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రవి, జర్నలిస్ట్ ముసిని అంజన్, మాస్టర్ నాగరాజు, ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, ఇరగడిండ్ల రామకృష్ణ, చంద్రకళ, గుండాల వెంకట్, డాన్స్ మాస్టర్ జగన్, కబడ్డీ కోచ్ చరణ్, కొండ ప్రేమ్ కుమార్, సైదులు, మాస్టర్ సంధ్య, మాస్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు భయపడేది లేదు

### కల్వకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి



**కల్వకుర్తి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రాజ్యసభ నామినేషన్‌ను సాంకేతిక కారణాల సాకుతో తిరస్కరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తీవ్రంగా విమర్శించారు. విపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయంగా బీజేపీ వ్యవస్థలను తన చేతుల్లోకి తీసుకుని దేశాన్ని పాలిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ నామినేషన్ తిరస్కరణ వెనుక బీజేపీ రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల బరిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక, తెరవెనుక కుతంత్రాలతో కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవాలని ప్రయత్నించడం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కట్టుబడి ఉందని, ఇలాంటి బెదిరింపులకు, కుట్రలకు భయపడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ అందించిన సేవలు, పార్టీ పట్ల ఆమెకున్న నిబద్ధత అమోఘమని, ఆమె గొంతును చట్టసభల్లో వినపడకుండా చేయాలని చూస్తే దేశవ్యాప్తంగా లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తలు అండగా నిలుస్తారని తెలిపారు. రాజ్యాంగ సంస్థలను అధికార పార్టీ తన స్వార్థానికి వాడుకోవడం ప్రజాస్వామ్యానికి చేటు అని, ఈ అప్రజాస్వామిక చర్యను దేశంలోని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. న్యాయం, ధర్మం ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటాయని, బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని కాయితి విజయకుమార్ రెడ్డి హెచ్చరించారు.

# సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలి

### రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ డిమాండ్



**నందికొట్కూరు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతులకు, కౌలు రైతులకు 2026 ఖరీఫ్ సీజన్‌లో 50 శాతం సబ్సిడీపై మొక్కజొన్న, వరి, మినుము, పెసర, కంది, సోయాబీన్, జీలుగ, ఉల్లి, మిరప తదితర పంట విత్తనాలను అందించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ మహాసభ ఆధ్వర్యంలో బుధవారం నందికొట్కూరు వ్యవసాయ అధికారి ఏడీఏ గిరీష్, నందికొట్కూరు మండలం ఏఏఓ షేక్షావలి, పగిడ్యాల మండలం ఏఏఓ మురళీధర్కు రైతాంగ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏడీఏ గిరీష్ మాట్లాడుతూ, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు, కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జూన్ మొదటి వారంలో వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం వెంటనే నాణ్యమైన విత్తనాలను 50 శాతం రాయితీతో ఏపీ సీడ్స్ రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేటు వ్యాపారస్తుల ద్వారా అందించాలని కోరారు. ఎరువుల ధరలు తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు వచ్చేలోపు ఆధార్ కార్డు ఆధారంగా విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలను అరికట్టాలని, ప్రతి రైతుకు వ్యాపారస్తులు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకుల ద్వారా పంటతో సంబంధం లేకుండా ఎకరాకు రూ.3 లక్షలు సున్నా వడ్డీతో ఇవ్వాలని, గత సంవత్సరం రైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోయినందున రూ.2 లక్షల రుణ మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు టి. నరసింహులు, వేల్పుల ఏసన్న, రైతు సంఘం జిల్లా నాయకులు బి. కృష్ణయ్య, వడ్డే శ్రీరాములు, షేక్ మమద్ భాషా, ఏబీఎస్ పాలెం సుధాకర్, భాస్కర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### -ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించిన సర్పంచ్ కప్పల ప్రవీణ్



**ఎలిగేడు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామంలోని హోటల్స్, టీ షాపులు, చికెన్ షాపులు, కిరాణా దుకాణదారులకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనర్థాలపై సర్పంచ్ కప్పల ప్రవీణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్రమైన నష్టం కలిగిస్తోందని హెచ్చరించారు. ప్లాస్టిక్ భూమిలో కలవడానికి వందల ఏళ్లు పడుతుందని, దీని వలన భూమి, నీరు కలుషితం అవ్వడమే కాకుండా ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం ద్వారా గాలిలో విషవాయువులు విడుదలై వాయు కాలుష్యం పెరుగుతుందని, సముద్రాలు, నదుల్లో చేరిన ప్లాస్టిక్ కారణంగా తిమింగలాలు, చేపలు, పక్షులు మరణిస్తున్నాయని ఆయన వివరించారు. ప్లాస్టిక్ కవర్లు, సీసాలు డ్రైనేజ్ వ్యవస్థలను మూసివేసి మురుగు నీరు నిలిచిపోయేలా చేసి వ్యాధులు వ్యాప్తి చెందడానికి కారణమవుతున్నాయని చెప్పారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లేనిపక్షంలో అధికారులు చర్యలు చేపడతారని సర్పంచ్ ప్రవీణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాపుల యజమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ లేదు అనే కారణంతో ఉపాధి హామీ పనులునిలిపివేత



**దేవరకొండ జూన్ 10.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** చందంపేట మండలం గాగిళ్ళ పురం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేదని కారణంతో నేటికీ పనులు ప్రారంభించకపోవడం బాధాకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ఆరోపించారు. గాగిళ్ళ పురం గ్రామంలో ఉపాధి కూలీలతో ఈనెల 12న తిప్పర్తి మండలం దుప్పలపల్లి గ్రామంలో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆనంద్ మాట్లాడుతూ కొన్ని నెలల నుండి ఉపాధి పనులు కల్పించాలని కూలీలు అధికారులను విన్నవించుకున్న నేటికీ పనులు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా భావించవలసి వస్తుందని అధికారులు వివిధ కారణాలతో ఫోటోలు అప్లోడ్ చేసే వారు లేరని టెక్నికల్ అసిస్టెంట్ నాలుగు గ్రామపంచాయతీలు చూస్తున్నామని కారణాలతో గ్రామంలో పనులు కల్పించకపోవడం వల్ల ఒక్కొక్క కూలికి 80 రోజులు పని దినాలు వేసుకున్న రోజు కూలి 300 చొప్పున 24 వేలు నష్టపోయారని వారు తెలిపారు పని లేని సమయంలో పనులు కల్పించే కల్పించే ఉద్దేశం ఉపాధి హామీ చట్టం దానిని నీరుగాస్తున్నారని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ముఖ్యంగా ఎంపీడీవో పరిశీలించి తక్షణమే పనులు కల్పించాలని కోరారు ఈనెల 12న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జరుగుతున్నాయి ఈ మహాసభలు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాసారం సీనయ్య, పుష్పమ్మ, శీను, ఈశ్వరయ్య, శ్రీశైలం ,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం


### - చెర్కూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



**వెల్దండ, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా చెర్కూర్ గ్రామంలో వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి నిర్వహించే విధానంపై అవగాహన కార్యక్రమం, గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ పరిశుభ్రత మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా వ్యర్థాల వేరు చేసే విధానాన్ని పాటించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు పథకంలో పైలెట్ గ్రామంగా చేర్కూర్ ఎంపికై, 98 మందిని లబ్ధిదారులుగా గుర్తించి మంజూరి పత్రాలు అందజేసిన తర్వాత కలెక్టర్ సంతకాలు లేవంటూ తిరిగి తీసుకోవడం ఏమిటని ఎంపీడీవో కృష్ణయ్యను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీఓ లక్ష్మణ్, మండలాధికారులు, ఉపసర్పంచ్ కొండలు, వార్డు సభ్యులు వెంకటమ్మ, లక్ష్మి, రమేష్, కుమార్, పద్మ, పూజ, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ నేత గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ నాయకుడు నారోజు కుమారస్వామి



**హైదరాబాద్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నార్సింగిలోని ఆయన నివాసంలో జరిగిన ఈ వేడుకలకు బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకుడు నారోజు కుమారస్వామి ప్రత్యేకంగా హాజరై, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారోజు కుమారస్వామి మాట్లాడుతూ, మునుగోడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి గంగిడి మనోహర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఆయన భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో నారోజు కుమారస్వామితో పాటు పలువురు బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మనోహర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## బలవుతున్న బంధాలు
# @ అక్రమసంబంధాలు

----------------
-క్రమక్రమంగా
అక్రమ సంబంధాలు
సభ్య సమాజంలో
ఆక్రమిస్తున్నాయి
-ఈ పనికిమాలిన చర్య
సక్రమమా...
అక్రమమా...
అని యోచించని
అయోగ్యులు
దౌర్భాగ్యులు
పెరుగుతున్నారు
-ఉత్తమ చదువులు చదివి
ఉన్నత పదవులు పొంది
సమాజంలో
సమున్నతంగా
ఉండాల్సిన పుండాకోరులు
దండుగ పనులు
దండిగా చేస్తున్నారు
-కామాతురాణం నభయంనలజ్జ
అన్నట్లుగా...
కామానికి
సిగ్గులేదు
ఎగ్గు లేదు
నిగ్గదీస్తారనే
దిగులు లేదు
-కామకేళిలో
మునుగుతున్నారు
మునిగి తేలుతున్నారు
కుటుంబ పరువును
ముంచుతున్నారు
-పెళ్లయినా...
పిల్లలున్నా...
పతి.. తన సతిని వీడి
మరొకతి తో
సతి... తన పతిని వీడి
మరొకడి తో
రతి కొరకు
సహజ వసతిని వదిలి
పర సతిని
పర పతిని కోరుకొని
గౌరవ సంపత్తిని
వదులుకొని
సుతా సుతుల
మతులు పోగొడుతున్నారు
-కలివిడి బదులుగా
విచ్చలవిడి
నిగ్రహం మారుగా
విశృంఖల విధానమే
ప్రధానమై
నీచ నికృష్ట
వికృత చేష్టలతో
కుటుంబ వ్యవస్థను
దాంపత్య ధర్మాన్ని
దెబ్బతీస్తున్న
అధములు
అధర్ములు
పాపం.. వారు ఎరుగరు
ఏదో ఒక రోజు
రాణయినా.. రాజయినా..
పాపం పండుతుంది
కర్మ వెంటాడుతుంది

Ch. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
ZPHS కనుకుల
స్వగ్రామం: ఎలిగేడు
( ఈ మధ్యకాలంలో పెరుగుతున్న అక్రమ సంబంధాల వార్తలను చూసి కలత చెంది రాసిన కవిత )



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన సిబ్బంది

**ఆమనగల్లు,జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం బదిలీలో భాగంగా నూతనంగా 5 మంది వైద్య సిబ్బంది విధుల్లో చేరారు. నర్సింగ్ అధికారులుగా విమల, విజయ, జ్యోతి, సూపర్‌వైజర్ గా రాణి మరియు ఓపీ ఏఎన్ఎం గా దస్తగిరియమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిపోర్ట్ చేసి విధుల్లో చేరారు. ఈ నియామకాలతో పట్టణ, మండల పరిసరాల ప్రజలకు వైద్య సేవలు మరింత వేగంగా, మెరుగ్గా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతలు చేపట్టిన నూతన సిబ్బందిని స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ సొమ్ము స్వాహా





## ఆర్‌బికే కేంద్రాల బాడుగ చెల్లింపుల్లో ఫోర్జరీ ఆరోపణలు




**నందికొట్కూరు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు (ఆర్‌బికేలు) ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. ప్రభుత్వ అధికారులు ఫోర్జరీ సంతకాలతో బిల్లులు చెల్లింపులు చేసి ప్రభుత్వ సొమ్ము స్వాహా చేశారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. వివరాల్లోకి వెళితే, నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలో జిల్లా వ్యవసాయ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. గతంలో మండల వ్యవసాయ అధికారి రంగారెడ్డి ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తూ, తన సంతకాన్ని ఫోర్జరీ చేసి 2018 నుంచి 2023 వరకు ఆర్‌బికే కేంద్రాల బాడుగ చెల్లింపులు జరిపారని ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ప్రభుత్వ ఆదేశాలతో 18 మందికి నోటీసులు జారీ చేశారు. గురువారం నంద్యాల జిల్లా ఏడీఏ సరళమ్మ, ఏవో ప్రవీణ్ కుమార్ రెడ్డిలు నందికొట్కూరు ఏడీఏ కార్యాలయంలో విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం మీడియాకు తెలియజేస్తామని అధికారులు వెల్లడించారు.

# సుల్తానాపూర్‌లో కోతుల బెడద

### -విద్యార్థులు, కాలనీవాసుల తీవ్రఇబ్బందులు





పాఠశాల ఆవరణలో ప్రకృతి వనం





కోతుల బారిన గాయపడ్డ రాయపాక రాజేందర్

**ఎలిగేడు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల పరిసరాల్లో, ఎస్సీ కాలనీలో కోతులు స్వైరవిహారం చేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరలో పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో విద్యార్థులకు ఈ కోతుల బెడద మరింత సమస్యగా మారుతుందని గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్సీ కాలనీకి చెందిన రాయపాక రాజేందర్పై కోతి దాడి చేసి మోచేతిపై కరచిన ఘటన స్థానికులను కలవరపరిచింది. పాఠశాలలో ప్రకృతి వనం ఉండటంతో కోతుల సంఖ్య పెరిగి, విద్యార్థులు, కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని, అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో కోతుల బెడదను నివారించాలని సర్పంచ్ బాపయ్య విజ్ఞప్తి చేశారు.

## ఎల్నినో, కేతి బచావోపై
# రైతులకు అవగాహన




నర్సాపూర్ లో సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్ అధికారులు



సుల్తానాపూర్ లో రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో ఉమాపతి పాల్గొన్న తాసిల్దార్ యాకన్న ఎంపీడీవో భాస్కరరావు

### -నేల ఆరోగ్యం, వర్షాభావ పరిస్థితులపై సూచనలు




రేకల్దేవ్ పల్లి లో మాట్లాడుతున్న సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

**ఎలిగేడు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ర్యాకల్దేవుపల్లి, సుల్తానాపూర్, నర్సాపూర్, శివపల్లి గ్రామాల్లో బుధవారం వ్యవసాయశాఖ ఏవో ఉమాపతి ఆధ్వర్యంలో రైతులకు ఎల్నినో వాతావరణ పరిస్థితులు, కేతి బచావో (నేల సంరక్షణ)పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్యం, భూసారం పరిరక్షణ, సేంద్రీయ వ్యవసాయం, ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై వివరించారు. వరి కొయ్యలు, మొక్కజొన్న పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నితే అవి ఎరువుగా మారి భూసారం పెరుగుతుందని సూచించారు. ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాస్కర్ రావు, తహసీల్దార్ యాకన్న, సర్పంచులు మద్దెల రమాదేవి, సంపత్, కవ్వంపల్లి బాపయ్య, పల్లెర్ల వెంకటేశ్ గౌడ్, దుగ్యాల వాణి, విద్యుత్ ఏఈ సంపత్ కుమార్, ఏఈవోలు సురేశ్, గణేశ్, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ఎప్పుడు పూర్తవుతుందో ప్రకటించాలి

**బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ డిమాండ్**



**షాద్‌నగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ 4,399 రోజుల పాటు ప్రధానిగా సేవలందించి రికార్డు సృష్టించారని, వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాల్గవ స్థానానికి తీసుకువచ్చారని ఆమె పేర్కొన్నారు. మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. జనధన్ ఖాతాలు, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రైతులకు పీఎం కిసాన్, కోవిడ్ సమయంలో ఉచిత వ్యాక్సినేషన్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక భాగం అని, 2013లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు అవసరమైన జీవోలు జారీ చేయించినట్లు గుర్తు చేశారు. పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో రూపకల్పన చేసిన ఈ ప్రాజెక్టు రూపురేఖలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పెండింగ్ ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో విఫలమయ్యారని, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదని ఆమె అన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు విడుదల చేస్తోందని, వాటిని వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో స్వల్ప వర్షానికే రహదారులు జలమయం అవుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయని ఆమె పేర్కొన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో రహదారులు, రైల్వే స్టేషన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొందుర్గ్ మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ప్రజల్లో ఆందోళన ఉందని, ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. అలాగే కొందుర్గ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, జిల్లా వైద్యాధికారులు వెంటనే అవసరమైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీకే అరుణ కోరారు.

## సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం కీలకం

**- మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల**



**కల్వకుర్తి, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పలు వార్డుల్లో పర్యటించారు. 19, 20, 21, 22వ వార్డులలో ప్రజలతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. స్థానికులు పలు సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు మున్సిపాలిటీ కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడమే ఈ సభల ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్లు చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి, మబ్బు రామరాజు, కొల్లోజు రాజేష్, చిత్తారి ఎల్లమ్మ, శీను, కోడెల లలిత, గణేష్ యాదవ్, ఎజాస్, మక్బుల్, మాజీ కౌన్సిలర్ నేరటి చిన్న, నాయకులు సోఫి వెంకట్ రెడ్డి, ఈశ్వర్, రేష్మ, శివ, రెహనా, దున్న సురేష్, మున్సిపల్ అధికారులు, వార్డుల ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను నిర్వర్తించేందుకే వార్డు సభలు

**- కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి**



**ఆమనగల్లు, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 10వ వార్డు విఠయిపల్లిలో వార్డ్ సభను కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని కమిషనర్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు సంబంధించిన అనేక అంశాలను ప్రజలకు వివరించారు. రాబోయ్యే వర్షాకాలం వర్షాకాల సన్నద్ధత, ప్రజలు డెంగ్యూ మలేరియా బరిన పడకుండా పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీరు, తడి-పొడి చెత్త సేకరణ గురించి ప్రజలకు అవగాహనా మరియు సూచనలు చేయడం జరిగినది. ఈ వర్షాకాలములో ప్రతి ఒక్కరు మొక్కలు నాటావాలేనని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ యొక్క కార్యక్రములో వివిధ శాఖల అధికారులు వారి యొక్క ప్రగతి ప్రణాళికను చదివి వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు మరియు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబుకు నంద్యాల ఎంపీ స్వాగతం



**నందికొట్కూరు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు బుధవారం విచ్చేసిన సందర్భంగా, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ పురోగతి కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన దూరదృష్టి, కృషి రాష్ట్రానికి మరింత అభివృద్ధి తీసుకువస్తుందని పేర్కొన్నారు.

## నందికొట్కూరులో ఎక్సైజ్ శాఖ దాడులు

**12 లీటర్ల నాటు సారా స్వాధీనం**



**నందికొట్కూరు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు బుధవారం నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారిమఠం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో షికారి కృష్ణ జూపిటర్ మోటార్ సైకిల్ (టీవీఎస్ కంపెనీ, రిజిస్టర్ నెంబర్ ఏపీ 40జీ 8383) పై నాటు సారా తరలిస్తుండగా, అధికారులను చూసి పారిపోయాడు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని, అందులో ఉన్న 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. పారారీలో ఉన్న వ్యక్తి షికారి కృష్ణ తండ్రి పేరు షికారి హీరాని, షికారిపేట, నందికొట్కూరు వాసిగా గుర్తించారు. ఈ దాడుల్లో ఎస్సైలు భాష్యం, శ్రీనివాసులు, జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ ఎంకే శేఖర్, సిబ్బంది కృపావర, కుమారి, ఎం. శివన్న, కె. సుధీర్ కుమార్, కె. శ్వేతారాణి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే అభివృద్ధి

**- సర్పంచ్ మహేందర్ గౌడ్**



**ఆమనగల్లు, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ పాలకుర్ల మహేందర్ గౌడ్ అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామసభ ఎజెండా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో లాలయ్య, ఎస్ఐ వరప్రసాద్, ఉప సర్పంచ్ బలవంత్ రెడ్డి మరియు ఆయా శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై ప్రత్యేక అవగాహన

**నందికొట్కూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలకు వర్క్‌షాప్**



**నందికొట్కూరు, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఆయన మాట్లాడుతూ, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కో-క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కో-యూనిట్ ఇన్‌చార్జ్‌లు, మండల ఐటీడీపీ ప్రతినిధులు, క్లస్టర్ టెక్నికల్ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీర ప్రసాద్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, హరి సర్వోత్తమ్ రెడ్డి, సత్యం రెడ్డి, కాజా మొహిన్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ బహిరంగ సభకు బయలుదేరిన మంచాల మండల కాంగ్రెస్ నాయకులు

**-సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్సీడీఏ కార్యాలయ ప్రారంభోత్సవం**





**మంచాల, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మీర్‌ఖాన్‌పేట్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఎఫ్సీడీఏ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంచాల మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, అనంగల్ల యాదయ్య, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, చిందం శ్రీశైలం, మానిపాటి వెంకటేశ్, పంబాల శివకుమార్, బుడిగల పరమేష్, కంబాలపల్లి బుగ్గరాములు, చిందం ఐలయ్య, ఎన్నిదుల మహేష్, ఎండి రఫీక్, మణిపాటి బుగ్గరాములు, ఎండి అశ్రఫ్, ఆడెపు మధు, గొరిగే కృష్ణ, అనంగల్ల రమేష్, గడ్డం సత్తయ్య, చీమల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. మంచాల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరి, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు హాజరయ్యారు.

## ఫ్యూచర్ సిటీ.. రాబోయే తరాలకు బంగారు దివిటీ

**-సీఎం సభకు భారీగా తరలిన నాయకులు, మహిళలు**





**ఆమనగల్లు, జూన్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఫ్యూచర్ సిటీ రాబోయే తరాలకు బంగారు బాటలు వేసే దివిటీ అని మున్సిపల్ ఛైర్మన్ పత్యానాయక్, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. ఫ్యూచర్ సిటీలో బుధవారం జరిగే ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (FCDA) కార్యాలయాలు ప్రారంభం మరియు సీఎం సభను విజయవంతం చేయడానికి ఆమనగల్లు పట్టణ, మండలం నుంచి భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పత్యానాయక్, జగన్, గుర్రం కేశవులు జెండా ఊపి బస్సులను ప్రారంభించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు రాబోయే తరాలకు బంగారు భవిష్యత్తును అందించే దిశగా వేగంగా అడుగులు వేస్తోందన్నారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణకే కాకుండా దేశానికే తలమానికంగా నిలిచే ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటుందన్నారు. డెవలప్మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటుతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. లక్షలాది మంది యువతకు ఉపాధి లభిస్తుందని, ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో తెలంగాణ దశ దిశ మారనుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీరామ్ విజయ్, మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మేనేజర్ ఆంజనేయులు తరలిన వారిలో కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఆదివాసీ రాష్ట్ర నాయకులు లక్ష్మి కృష్ణ నాయక్, కుమార్ గౌడ్, దేవరశెట్టి మహేష్, రఫీ తదితరులు ఉన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్

గురువారం 11 జూన్ 2026

# ఇద్దరు భారత జవాన్‌లు దుర్మరణం..!

### ప్రమాదవశాత్తు పేలిన గ్రెనేడ్..



**న్యూఢిల్లీ జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రమాదవశాత్తు గ్రెనేడ్ పేలిన ఘటనలో ఇద్దరు భారత జవాన్లు దుర్మరణం పాలయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా ఉరి సెక్టార్లోగల కమాల్‌కోట్ సైనిక శిబిరంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అధికారిక వర్గాల కథనం ప్రకారం.. శిబిరంలోని సైనికులు ఆయుధ పరికరాలను ఒకరి నుంచి మరొకరికి అప్పగిస్తున్న సమయంలో గ్రెనేడ్ అకస్మాత్తుగా పేలింది. ఈ పేలుడు ధాటికి ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే సైన్యానికి చెందిన 92 బేస్ ఆసుపత్రికి తరలించినప్పటికీ, వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటన పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగిందని, ఇందులో ఉగ్రవాదుల ప్రమేయం కానీ, ఇతర బాహ్య శక్తుల పాత్రకానీ లేదని రక్షణ శాఖ వర్గాలు స్పష్టంచేశాయి. ఈ దురదృష్టకర సంఘటనపై సైన్యం ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. సాధారణంగా ఇలాంటి ఘటనలు అత్యంత అరుదుగా జరుగుతాయని, ఆయుధాల వినియోగంలో అప్రమత్తత ఎంతటి కీలకమో ఈ ఉదంతం గుర్తుచేస్తోందని అధికారులు పేర్కొన్నారు. మృతి చెందిన సైనికుల కుటుంబాలకు ఆర్మీ ఉన్నతాధికారులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నిబంధనల ప్రకారం బాధిత కుటుంబాలకు అందాల్సిన అన్ని రకాల ఆర్థిక సాయాన్ని, ఇతర ప్రయోజనాలను సత్వరమే అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా రక్షణ శాఖ అధికారులు హామీ ఇచ్చారు.

# ఘనంగా కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు




**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. కరీంనగర్ బస్టాండ్ చౌరస్తా, జిల్లా కేంద్రం, అలాగే మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేస్తూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చూపిన చొరవను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగిన వేడుకల్లో ప్రజలు, నాయకులు కవ్వంపల్లి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని మోడీ 12 ఏళ్ల సుపరిపాలనకు ప్రత్యేక పూజలు



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరుసగా 12 సంవత్సరాలు 4399 రోజులు దేశానికి సుపరిపాలన అందించిన సందర్భంగా కరీంనగర్ నగరంతో పాటు మానకొండూర్ మండలంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్‌లోని శివాలయం, మహాశక్తి ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో అర్చనలు, అభిషేకాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో కూడా బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మోడీ ఆయురారోగ్యాలు, దేశ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ప్రధాని మోడీ 12 ఏళ్ల సుపరిపాలనకు కరీంనగర్, మానకొండూర్‌లో ఘనంగా ప్రత్యేక పూజలు జరిగాయి.

# నేటి ఫలితాలు...

## 11-06-2026





**మేషరాశి**
ఆప్తుల నుండి అవసరానికి సహాయ సహకారాలు అందుతాయి. దీర్ఘకాలిక ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. సంతాన విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వ్యాపార పరంగా నూతన పెట్టుబడులు లభిస్తాయి. సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. అదృష్ట రంగు: ఎరుపు
సంఖ్య: 3

**వృషభరాశి**
ముఖ్యమైన వ్యవహారాలలో ఆత్మ విశ్వాసంతో పని చేసి లాభాలు అందుకుంటారు. వ్యాపారాలలో కీలక నిర్ణయాలు అమలు చేస్తారు. దాయాదులతో ఆస్థి వివాదాలు పరిష్కరించుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో అధికారుల నుండి ఆశించిన సహకారం అందుతుంది. నిరుద్యోగులకు లభించిన అవకాశలు సద్వినియోగం చేసుకోవాలి. అదృష్ట రంగు :తెలుపు
సంఖ్య 4

**మిథున రాశి**
ఋణ ఒత్తిడి అధికమై మానసిక శిరో భాధలు తప్పవు. దూర ప్రయాణాలు వాయిదా వెయ్యడం మంచిది. దైవ సేవా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొంటారు. సంతాన విషయమై ఊహించని విషయాలు తెలుస్తాయి. స్థిరాస్తి ఒప్పందాలు కష్టం మీద పూర్తవుతాయి. వృత్తి ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితులుంటాయి. అదృష్టం రంగు:ఆకుపచ్చ
సంఖ్య :5

**కర్కాటకరాశి**
మిత్రులకు మీ అభిప్రాయాలు నచ్చే విధంగా ఉండవు. అనుకున్న సమయానికి అనుకున్న విధంగా పనులు పూర్తి చేయలేరు. కుటుంబ పెద్దలతో మాటపట్టింపులుంటాయి. ఇంటా బయట ఒత్తిడి వలన శారీరక మానసిక ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. ఉద్యోగాల్లో అధికారుల ఆగ్రహానికి గురికావాల్సివస్తుంది. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. అదృష్ట రంగు: వెండి రంగు సంఖ్య: 6

**సింహరాశి**
బంధుమిత్రుల సమాగమం ఆనందం కలిగిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో అందరితో సఖ్యతగా వ్యవహరించి ఆకట్టుకుంటారు. సమాజంలో కీర్తిప్రతిష్టలు పెరుగుతాయి. ఆర్థిక ప్రయత్నాలు అనుకూల ఫలితాలు ఇస్తాయి. వాహన అనుకూలత కలుగుతుంది. జీవిత భాగస్వామితో దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. అదృష్ట రంగు :బంగారు రంగు సంఖ్య: 7

**కన్యరాశి**
దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. బంధు మిత్రుల నుండి అరుదైన ఆహ్వానలు అందుతాయి. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. నిరుద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో మీ ప్రవర్తనకు అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు. అదృష్ట రంగు: ఆకుపచ్చ
సంఖ్య 8

**తులరాశి**
చేపట్టిన పనులలో జాప్యం కలుగుతుంది. శారీరక మానసిక సమస్యలు భాదిస్తాయి. ఉద్యోగమున విలువైన పత్రముల విషయంలో జాగ్రత్త వ్యవహరించాలి. వ్యాపారాలలో స్వంత నిర్ణయాలు కలిసిరావు. కుటుంబ విషయంలో ఆలోచనలలో స్థిరత్వం ఉండదు. దైవ కార్యక్రమంలో పాల్గొనడం మంచిది. అదృష్ట రంగు: తెలుపు సంఖ్య :9

**వృశ్చికరాశి**
నూతన వాహన కొనుగోలు ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి. బంధు మిత్రులతో అకారణ వివాదాలు కలుగుతాయి. కుటుంబ పెద్దల ఆరోగ్య విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. చేపట్టిన పనులలో జాప్యం కలుగుతుంది. అవసరానికి చేతిలో డబ్బు నిల్వ ఉండదు. వృత్తి వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. అదృష్ట రంగు :మెరూన్
సంఖ్య1

**ధనస్సురాశి**
కీలక వ్యవహారాలలో ధైర్యంగా నిర్ణయాలను తీసుకుని లాభాలు అందుకుంటారు. నూతన వ్యాపార ప్రారంభానికి అవరోధాలు తొలగుతాయి. నూతన వస్త్ర ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అన్ని వైపుల నుండి ఆదాయ మార్గాలు పెరుగుతాయి. సోదరుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. అదృష్ట రంగు: పసుపు
సంఖ్య :2

**మకరరాశి**
అనవసర వస్తువులపై ధనవ్యయం చేస్తారు. సమయానికి నిద్రహారాలు ఉండవు. నేత్ర సంబంధిత అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉంటుంది. ఇతరుల నుండి విమర్శలు ఎదురవుతాయి. ఉద్యోగాలలో నిరుత్సాహ వాతావరణం ఉంటుంది. ఆప్తులతో మాట పట్టింపులు కలుగుతాయి. అదృష్ట రంగు :నీలం
సంఖ్య :3

**కుంభరాశి**
సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. బంధు మిత్రుల నుండి విలువైన బహుమతులు పొందుతారు. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. విందు వినోద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. సంతానం విద్యా విషయాలు సంతృప్తికరంగా సాగుతాయి. అదృష్ట రంగు: నీలం
సంఖ్య :4

**మీనరాశి**
ఇంటా బయటా జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రయాణాలలో మార్గ అవరోధాలు తప్పవు. ఆర్థిక వ్యవహారాలలో తొందరపాటు నిర్ణయాలు మంచివి కావు. ఊహించని రీతిలో ఖర్చులు పెరుగుతాయి. వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలున్నవి. ఇంటా బయట వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. అదృష్టరంగు: పసుపు
సంఖ్య 5

**శ్రీ కా లభైరవ ఉపాసకులు**
**డక్క జంబు లయ్య**
**9491163914**



# డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ కు శుభాకాంక్షలు తెలిపిన శాలిగౌరారం కాంగ్రెస్ నాయకులు




**శాలిగౌరారం, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత జన్మదినం సందర్భంగా శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలిగౌరారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తోటకూరి పరుశురాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజుల శ్రీనివాస్,తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్ పలువురు కలిసి పున్న కైలాస్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలనీ,ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. పున్నా కైలాస్ నేతను కలిసినవారి లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్,ఎస్టీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుల్తాన్ వెంకన్న.కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ ఇంధనూరి శీను పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# 45వ డివిజన్‌లో ఐమాక్స్ లైట్లు ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్, జూన్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక ఐమాక్స్ లైట్లను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీధి లైట్ల ద్వారా రాత్రివేళల్లో ప్రయాణికులు, స్థానికులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. నగర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు పాలకవర్గం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ, అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధిలో భాగంగా 45వ డివిజన్‌లో ఐమాక్స్ లైట్లు ప్రారంభమయ్యాయి.